VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ సోమవారం 20 జనవరి 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 181

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






# ఐటీ పార్కు

## రూ.450 కోట్లతో...

**10 లక్షల చ.అ. విస్తీర్ణంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న క్యాపిటల్యాండ్**

**సీఎం రేవంత్‌రెడ్డితో చర్చల అనంతరం ప్రకటన**

**ముఖ్యమంత్రి బృందం సింగపూర్ పర్యటన పూర్తి**

**చివరి రోజు వరుసగా పారిశ్రామికవేత్తలతో భేటీలు**

హైదరాబాద్: రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు 'క్యాపిటల్యాండ్' కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో అత్యాధునిక ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సింగపూర్‌లో ఆదివారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో కంపెనీ ఈ నిర్ణయం ప్రకటించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడుల ప్రచార శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, క్యాపిటల్యాండ్ తరఫున ఇండియా ట్రస్ట్ మేనేజ్‌మెంట్ సీఈవో గౌరీశంకర్ నాగభూషణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతాని తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సింగపూర్ పర్యటనలో ఇదొక ముందడుగుగా ప్రభుత్వం పేర్కొంది. "సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్‌లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. క్యాపిటల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుంది. ఈ సంస్థ నిర్ణయం ఆహ్వానించదగింది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలు ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు లభిస్తాయి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉంది: గౌరీ శంకర్

కంపెనీ ఇండియా ట్రస్ట్ మేనేజ్‌మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని అన్నారు. తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. క్యాపిటల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్జాతీయ టెక్ పార్క్(ఐటీపీహెచ్), అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై.. 2028 నాటికి పూర్తి కానుంది.

## ఎన్నికల సంఘం పనితీరు

# అద్భుతం

**నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తోంది**

**ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తోంది**

**'మన్ కీ బాత్'లో ప్రధాని ఉద్ఘాటన**



దిల్లీ: దేశంలో ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించడంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) పోషిస్తున్న పాత్రను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఓటింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునికం చేస్తూ.. ప్రజాస్వామ్యాన్ని ఈసీ మరింత బలోపేతం చేస్తోందని కొనియాడారు. 'మన్ కీ బాత్'లో ప్రధాని ఆదివారం మాట్లాడుతూ.. దేశ ప్రజాస్వామ్య మనుగడలో ఎన్నికల సంఘం పాత్ర కీలకమని అన్నారు. అందుకే రాజ్యాంగ నిర్మాతలు కూడా రాజ్యాంగంలో ఎన్నికల సంఘానికి పెద్ద పీట వేశారని తెలిపారు. 1951-52లో తొలిసారి ఎన్నికలు జరిగినపుడు దేశంలో ప్రజాస్వామ్యం కొనసాగుతుందా అనే అనుమానాలను కొంత మంది వ్యక్తం చేశారని.. అవన్నీ పటాపంచలయ్యాయని ప్రధాని అన్నారు. ప్రజలకు మరింత శక్తినిచ్చేందుకు సాంకేతిక శక్తిని ఎన్నికల సంఘం ఉపయోగిస్తున్న తీరును అభినందించారు.


ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై విపక్షాలు ప్రశ్నలు లేవనెత్తుతున్న తరుణంలో ఎన్నికల సంఘంపై మోదీ భారీస్థాయిలో పొగడ్తల వర్షం కురిపించడం గమనార్హం. ఈ నెల నాలుగోవారం గణతంత్ర దినోత్సవం ఉన్నందున 'మన్ కీ బాత్'ను మూడో ఆదివారమే నిర్వహించాల్సి వచ్చిందని మోదీ తెలిపారు. ఈ నెల 26తో గణతంత్రంగా భారత్ ఆవిర్భవించి 75 ఏళ్లు పూర్తవుతున్నాయని.. అందుకే ఈ ఏడాది జరుపుకోనున్న గణతంత్ర దినోత్సవం చాలా ప్రత్యేకమని చెప్పారు. ఈ సందర్భంగా పవిత్ర రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ నిర్మాతలకు తాను వందనం చేస్తున్నానని చెప్పారు. రాజ్యాంగ సభలో రాజేంద్రప్రసాద్, బి.ఆర్.అంబేద్కర్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన ప్రసంగాల ఆడియో క్లిప్పులను ప్రధాని వినిపించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా పేర్కొన్నారు. అయోధ్యలోని రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన చేసి ఏడాదైన విషయాన్ని ప్రస్తావించారు. అంతరిక్షంలో అద్భుతమైన విజయాలు సాధిస్తున్న ఇస్రోను ప్రధాని అభినందించారు. అస్సాంలో నౌగావ్ గ్రామంలో పంటలను నాశనం చేస్తున్న ఏనుగుల కోసం.. ప్రత్యేకంగా గడ్డిని పెంచి గజరాజుల ఆకలిని తీరుస్తున్న గ్రామస్థుల ఆలోచననూ కొనియాడారు.

దేశంలో ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించడంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) పోషిస్తున్న పాత్రను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఓటింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునికం చేస్తూ..

# కాంగ్రెస్, బీఆర్ఎస్.. బొమ్మా బొరుసు



హైదరాబాద్: రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనను ప్రజలు చూస్తున్నారని, అభివృద్ధిలో ఈ రెండు పార్టీల వైఖరి బొమ్మ, బొరుసు మాదిరి ఉందని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పలువురు యువకులు ఆదివారం కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రెండు పార్టీలు ఒకరి మీద ఒకరు తిట్టుకుంటూ కాలయాపన చేస్తున్నాయని, రెండు పార్టీలు కుటుంబ పార్టీలు, అవినీతి పార్టీలని ఆరోపించారు. ఈ రెండు పార్టీల నేతలు రాష్ట్ర ఖజానాను దోపిడీ చేశారని మండిపడ్డారు. విశ్వనగరమని చెబుతూ వీధుల్లో కనీసం లైట్లు కూడా లేవన్నారు. ప్రభుత్వ శాఖల్లో కిందిస్థాయి ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. లిక్కర్ మీద వచ్చే డబ్బులు కూడా ఇతర వాటికి మళ్లిస్తున్నారని, దీంతో లిక్కర్ కంపెనీలు కూడా రాష్ట్రానికి మద్యం ఇవ్వమని చెబుతున్నాయన్నారు. బీజేపీపై నమ్మకంతో ప్రజలు 8 పార్లమెంటు సీట్లు కట్టబెట్టారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చావుతప్పి కన్ను లొట్టపోయినట్టు బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. రాష్ట్రరా అప్పుల కుప్పగా మారడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కారణమని మండిపడ్డారు. అవినీతి మచ్చ లేకుండా మూడు దఫాలుగా మోదీ ప్రభుత్వం దేశాన్ని పాలిస్తోందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలంగాణలో పర్యటించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదన్నారు.



# ఆదిలాబాద్ జిల్లాలో ప్రమాదం..

## 47 మంది యాత్రికులకు గాయాలు

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాలేపూర్ ఘాట్‌లో యాత్రికులు ప్రయాణిస్తున్న వాహనం బోల్తాపడింది.

ఎదులాపురం: ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాలేపూర్ ఘాట్‌లో యాత్రికులు ప్రయాణిస్తున్న వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 47 మంది యాత్రికులకు గాయాలయ్యాయి. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108, ప్రైవేటు వాహనాల్లో వాహనాల్లో రిమ్స్, నార్నూర్, ఉట్నూర్ ఆసుపత్రులకు తరలించారు. భక్తులు కెరమెరి మండలంలోని జంగుబాయి ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో వాహనంలో మొత్తం 60 మంది భక్తులు ఉన్నారు. వీరిని గుడిహత్నూర్ మండలం సూర్యగూడ గ్రామ ఆదివాసీలుగా గుర్తించారు.

# మహా కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం..

## పేలిన సిలిండర్.. 25 గుడారాలు దగ్ధం..!



యూపీలో కోలాహలంగా సాగుతున్న మహా కుంభమేళాలో ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కుంభమేళాకు వచ్చిన భక్తులు వేసుకున్న గుడారాల్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు సిలిండర్ పేలటంతో.. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గుడారాలన్ని పక్కపక్కనే ఉండటంతో.. ప్రమాదంలో సుమారు 25 టెంట్ల వరకు కాలి బూడిదైనట్టు తెలుస్తోంది. అయితే... ఈ ప్రమాదంలో ఎవరికైనా ఏమైనా జరిగిందా.. అందరూ క్షేమంగానే ఉన్నారా అన్నది తెలియాల్సి ఉంది. యూపీలోని ప్రయాగ్?రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భక్తుల గుడారాల్లో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. మంటల దాటికి గుడారాలు కాలిబూడిదయ్యాయి. ఎగిసిపడిన మంటలను చూసి.. భక్తులు భయభ్రాంతులకు గురయ్యారు. మిగతా శిబిరాల నుంచి భక్తులు బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని మంటలు అదుపు చేశారు.

అయితే.. ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలోని సెక్టార్-5లో మంటలు చెలరేగాయి. వారణాసిలోని వివేకానంద సేవా సమితి గుడారంలో భోజనం వండుతుండగా.. ప్రమాదవశాత్తు సిలిండర్ పేలటంతో.. ప్రమాదం సంభవించినట్టు తెలుస్తోంది. గ్యాస్ సిలిండర్ పేలటంతో.. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో.. గుడారాలను మంటలు చుట్టుముట్టి అగ్ని కీలకల ఎగిసిపడ్డాయి. పెద్ద ఎత్తున నల్లటి పొగ వ్యాపించింది. ఈ ప్రమాదంలో 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిదైనట్లు సమాచారం.

మంటలను అదుపు చేసేందుకు ఆరు అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి. గుడారాలన్ని పక్కపక్కనే ఉండటంతో.. మంటలు అన్ని వైపులా విస్తరించాయి. దీంతో.. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి పరిసర ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. మహాకుంభమేళా పరిధిలోకి వచ్చే శాస్త్రి బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి మధ్య ప్రాంతంలో వేసిన గుడారాల్లో
ఈ మంటలు చెలరేగాయి. ఘటన జరిగిన ప్రాంతంలో పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి. ప్రమాదానికి సంబంధిత వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. అయితే.. ప్రమాదం జరిగిన చోట.. వందలకొద్దీ గుడారాలు ఉండటం ఆందోళనకు గురిచేస్తోంది. కాగా.. ఈ మంటలు పక్కనున్న గుడారాలుకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంధి ప్రయత్నిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు కాంగ్రెస్ కమిటీలుగా ఉన్నాయి.

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్త.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 19:**

ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ఆదివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమన్వయ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడారు.

**ఇందిరమ్మ ఇండ్లు**

అర్బన్ నియోజకవర్గంలో గత 11 సంవత్సరాలనుండి ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని నాగారంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయన్నారు.హౌసింగ్ మంత్రి పోగులేటి దసరాకే ఇండ్లు ఇస్తామని సంక్రాతి వచ్చిన మోక్షం లేదన్నారు.వాటి మరమ్మత్తులకు సరిపడా నిధులు కేటాయించి జి ఓ కి వ్యతిరేకంగా జరిగిన జాబితాను రద్దు చేసి అర్హులైన జాబితాను జి ఓ ప్రకారం ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 ఇండ్లు ఇస్తామని ఇప్పుడు మొదట జాగా ఉన్నవాళ్ళకే అనడం వల్ల అర్బన్ లో కేవలం 1600 లబ్దిదారులను మాత్రమే గుర్తించారని అన్నారు.జాగా లేని పేద, మధ్యతరగతి వాళ్ళు చాలా మంది ఉన్నారని వారికీ నష్టం జరగకుండా వారికి మొదటి దశలోనే వారికీ న్యాయం చేయాలన్నారు అలాగే అర్బన్ నియోజకవర్గనికి 7వేల ఇండ్లు మంజూరు చేయాలనీ ఇదే విషయం పై అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగిందని గుర్తుచేసారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు కాంగ్రెస్ కమిటీలుగా ఉన్నాయని అన్నారు కమిటీల్లో ప్రతిపక్షలకు సమూచిత అవకాశం కల్పించడం వల్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని అన్నారు.

**కొత్త రేషన్ కార్డులు**

కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియలో ప్రభుత్వం ఆంక్షల పేరుతో కోతలు పెడుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకానికి రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకుంటారు కాబట్టి కోతలు పెట్టి గరిబోళ్ల కడుపు కొట్టొద్దని మంత్రిగారిని కోరారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రేషన్ కార్డులు కట్ చేయకుండా కొత్తవారికి కూడా జారీ చేయాలనీ సూచించారు.



ఫోర్ వీలర్ వాహనాదారులకు రేషన్ తొలగించడం, కొత్తవి జారి చేసే విషయంలో సొంత క్యాబ్, ఆటో నడుపుకునే వారిని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులకు, మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులకు ప్రభుత్వం నుండి ఎంపిక చేసి వచ్చిన జాబితాకు చాలా తేడా ఉందన్నారు దీని ద్వారా అర్హులైన లబ్దిదారులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు.

**రైతు భరోసా**

రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 15 వేలు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలకు ఇస్తామన్నా 12వేలు ఎటువంటి ఆంక్షలు లేకుండా అర్హులైన వారందరికీ అందేల చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం హయాంలో కొత్త రేషన్, జాబ్ కార్డు మంజూరు జరగలేదని అన్నారు జాబ్ కార్డు లేని కూలీలు వేల సంఖ్యలో మంది ఉన్నారని వారిని కూడా దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధికై వినతులు**

నగరంలో శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ ను ఆధునిక హంగులతో పునర్ నిర్మించాలని ఆధునిక సౌకర్యాలు వైటింగ్ హాల్,డిజిటల్ స్క్రీన్, పార్కింగ్, సెక్యూరిటీ,వంటి సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం అందించారు, నియోజకవర్గనికి ఇంటిగ్రెటెడ్ స్కూల్ మంజూరు చేయాలనీ అలాగే నియోజకవర్గనికి రావలిసిన సిడిఎఫ్ ఫండ్ విడుదల చేయాలనీ ఇదే అంశం ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగిందని సీడీఫ్ తో పాటు స్పెషల్ ఫండ్ వంద కోట్లు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజురు చేయాలనీ మంత్రి జూపల్లికి వినతిపత్రం అందించారు.

# ప్రజా చైతన్యంలో కమ్యూనిస్టులు ముఖ్యపాత్ర.

## - జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 19**

ప్రజా చైతన్యంలో మరింతగా కమ్యూనిస్టులు ముఖ్యపాత్ర పోషించాల్సిన అవసరం ప్రస్తుతం ఉందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు అన్నారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కోటగల్లిలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ క్లాసులకు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ వెంకన్న అధ్యక్షత వహించగా, జీవ పరిణామం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు క్లాసు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ అంశాలతో పాటు చరిత్ర, సైన్సు విషయాలను కూడా నేర్చుకోనే దృక్పథాన్ని కలిగిన వాళ్లు కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. మనువాద శక్తులు మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల్ని మతం పేరుతో విడదీస్తూ, పీడిస్తున్న ప్రస్తుత తరుణంలో, ప్రజల్ని అప్రమత్తం చేయడంలో ప్రగతిశీల శక్తులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. అందుకోసం రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. సైన్సు పట్ల, చరిత్ర పట్ల సమకాలీన రాజకీయాల పట్ల ప్రజల్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతుల్లో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు సాయన్న, మురళి, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, సీఎల్సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, పి వై ఎల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సాయిబాబా, మహేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు రాందాస్, లింగం, గంగాధర్, శకుంతల మోహన్, లలిత, నసీర్, సృజన్, మంజుల, శారద తదితరులు పాల్గొన్నారు.

# 13 కిలోమీటర్లు...13 నిమిషాలు

## గుండె తరలింపునకు మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్



**హైదరాబాద్:** గుండె ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ కోసం చేపట్టిన ప్రక్రియలో హైదరాబాద్ మెట్రో కీలక పాత్ర పోషించింది. నగరంలోని ఎల్‌బీనగర్‌లో ఉన్న కామినేని ఆస్పత్రి నుంచి దాత గుండెను లక్డీకపూల్‌లో ఉన్న గ్లెనిగేల్స్ గ్లోబల్ ఆస్పత్రికి అత్యంత వేగంగా తరలించారు. దీని కోసం హైదరాబాద్ మెట్రో సంస్థ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేసింది. ఎటువంటి ఆటంకాలు, ఆలస్య లేకుండా.. అతివేగంగా దాత గుండెను ట్రాన్స్‌పోర్ట్ చేసింది. గ్రీన్ కారిడార్ ద్వారా సుమారు 13 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 13 నిమిషాల్లోనే చేరుకున్నారు. ఈ రూట్లో 13 స్టేషన్లు దాటేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ మరీ ఎక్కువగా ఉంటుంది.

# రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

### జంటనగరాల్లో చురుకుగా వెరిఫికేషన్ ప్రక్రియ

### కొత్త రేషన్ కార్డు కోసం 83వేల మంది దరఖాస్తు



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేస్తోంది. ఇటీవల కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో కొత్త రేషన్ కార్డుల పక్రియను మరింత దృష్టిలో పెట్టుకుని, జీహెచ్ఎంసీ అధికారులు రంగంలోకి దిగారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి నేతృత్వంలో 150 డివిజన్లలో దరఖాస్తుదారుల అర్హతల పరిశీలన ప్రారంభమైంది. జీహెచ్ఎంసీ పరిధిలో రేషన్ కార్డుల వెరిఫికేషన్ కొనసాగుతోంది. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ఆదాయం, ఆస్తులు వివరాలు తనిఖీ చేస్తున్నారు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల సమన్వయంతో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోంది. రెండు లక్షల లోపు ఆదాయం ఉండి, బిలో పావర్టీ లైన్‌కు దిగువన ఉన్న వారు రేషన్ కార్డు అర్హులు అంటున్నారు. సొంత ఇండ్లు, ఆస్తులు ఉండి కూడా రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారి దరఖాస్తులను అధికారులు పరిశీలించడం లేదని అంటున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డు కోసం 83 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు, ఈ నెల 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ నాటికి అర్హుల ఎంపిక పక్రియను పూర్తిచేయాలని, 25వ తేదీకి ఆయా జిల్లా కలెక్టర్లకు నివేదికను అందజేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం వద్ద ఉన్న డేటాతో సరిచూసి, చివరగా ఈ నెల 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వేలో, జీహెచ్ఎంసీ పరిధిలో 22 లక్షల కుటుంబాల వివరాలను సేకరించింది. ఈ సర్వే అనంతరం కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇందులో 83,285 మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు గుర్తించారు.

ఇంటింటి సర్వేలో కూడా అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం తమ వివరాలను నమోదు చేసుకున్నారు. గతంలో కొత్త రేషన్ కార్డుల జారీ లేకపోవడం, కార్డుల్లో మార్పులు చేసుకునే అవకాశాలు లేకపోవడంతో వేలాది మంది ప్రజలు కొత్త కార్డుల కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. జీహెచ్ఎంసీ అధికారులు ప్రాథమికంగా అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలిస్తున్నారు. నివేదిక తయారు చేసి, ఈ నెల 26వ తేదీ నాటికి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభమయ్యేలా కృషి చేస్తున్నారు. ఈ కొత్త పక్రియ ద్వారా రాష్ట్రంలోని అనేక మంది అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేయడంలో సహాయపడుతుంది.

# దుండగుడు దొంగతనం చేయలేదు

## సైఫ్‌పై పదేపదే దాడి చేశాడు : కరీనాకపూర్



**ముంబై:** సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన ఘటన గురించి కరీనా కపూర్ పోలీసులకు వివరించింది. ఇంట్లోకి చొరబడిన వ్యక్తి.. దూకుడుగా దాడి చేసినట్లు ఆమె చెప్పింది. అయితే ఆ దుండగుడు ఇంట్లో ఉన్న ఆభరణాలను టచ్ చేయలేదని తెలిపింది. బాంద్రా అపార్ట్‌మెంట్‌లో జరిగిన అటాక్ గురించి పోలీసులకు ఆమె తెలియజేసింది. సైఫ్‌తో ఘర్షణ జరిగిన సమయంలో ఆ వ్యక్తి చాలా దూకుడుగా వ్యవహరించినట్లు చెప్పింది. పదేపదే సైఫ్‌పై అటాక్ చేయడాన్ని చూశానని కరీనా తెలిపింది. సైఫ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకే ప్రియార్టీ ఇచ్చినట్లు పేర్కొన్నది. దాడి తర్వాత దుండగుడు పారిపోయాడని, విలువైన వస్తువుల్ని ఏమీ తీసుకెళ్లలేదని కరీనా తెలిపింది. పిల్లలు తైమూర్, జెహంగిర్‌ను రక్షించే ఉద్దేశంతో ఖాన్ ప్రతిదాడి చేసినట్లు ఆమె చెప్పింది. జెహంగిర్ వద్దకు దుండుగడు చేరుకోలేకపోయాడని, ఆ టైంలో ఖాన్‌పై పలుమార్లు అతను అటాక్ చేసినట్లు ఆమె తెలిపింది. దాడి తర్వాత చాలా ఆందోళనకు గురయ్యానని, అందుకే సోదరి కరిశ్మా తనను ఆమె ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపింది.

# సభాపతిపై అవిశ్వాసానికి కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు



బెంగళూరు: విధానపరిషత్ సభాపతి బసవరాజ హొరట్టిపై వేటు వేయాలని అధికార కాంగ్రెస్ తీవ్రంగా కసరత్తు ప్రారంభించింది. బెళగావి శాసనసభ శీతాకాల సమావేశాల వేళ చివరిరోజున మంత్రి లక్ష్మి హెబ్బాళ్కర్, బీజేపీ సభ్యుడు సీటీ రవిల మధ్య తలెత్తిన వివాదంలో సభాపతి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు మండిపడుతున్నాయి. మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ పట్ల ఎమ్మెల్సీ సీటీ రవి అనుచితమైన వ్యాఖ్యలు చేశారని పోరెన్సిక్‌లో రుజువైనట్టు ప్రచారం సాగుతోంది. అయితే సభాపతి మాత్రం అటువంటి వ్యాఖ్యలు రికార్డు కాలేదని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత సీఐడీ విచారణకు సభాపతి అనుమతులు ఇవ్వలేదు. ఈ కారణాలతోనే సభాపతిపై అవిశ్వాసం పెట్టాలని కాంగ్రెస్ వర్గాలు తీవ్రంగా ఆలోచన చేస్తున్నాయి. సుదీర్ఘకాలంలో జేడీఎస్?లో కొనసాగిన హొరట్టి ఇటీవలి ఎన్నికల్లో బీజేపీలో చేరి సభాపతి అయ్యారు. ఆయన పరిషత్‌లో సీనియర్ సభ్యుడిగా ప్రత్యేకంగా గౌరవిస్తారు. కానీ బెళగావిలో వివాదం పట్ల ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. పరిషత్‌లో మొత్తం సభ్యులు 75మంది. 38మంది సభ్యుల మద్దతు ఉండేవారికి సభాపతి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి 33మంది ఉండగా, బీజేపీ నుంచి 29మంది జేడీఎస్ 8మంది ఉన్నారు. ఒకరు ఇండిపెండెంట్ సభ్యుడు కాగా సభాపతి ఒకరు. మూడుస్థానాలు ఖాళీగా ఉన్నాయి. సభాపతితో కలిపితే బీజేపీ-జేడీఎస కూటమికి 38మంది మద్దతు ఉంది. ఇండిపెండెంట్‌గా ఉండే లఖన్ జార్కిహొళి బీజేపీకి మద్దతు ఇస్తే ఎటువంటి ఢోకా ఉండదు. అయితే జేడీఎస్ సభ్యుడు తిప్పేస్వామి పదవీకాలం ఈనెల 27తో ముగియనుంది. ప్రస్తుతం ఖాళీగా ఉండే మూడుస్థానాలు కలిపి ఒకేసారి 4 స్థానాలకు ప్రభుత్వం నామినేట్ చేసుకుంటే కాంగ్రెస్ బలం 37కు పెరుగుతుంది. అప్పుడు ఇండిపెండెంట్ మద్దతు కూడా పొందితే 38మంది మద్దతుతో సభాపతిని మార్చే అవకాశం ఉంది.

### సామాజిక మాధ్యమాల్లో పాకిస్తాన్‌కు అనుకూల పోస్టు

# వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

లక్నో: సామాజిక మాధ్యమాల్లో పాకిస్థాన్ అనుకూల నినాదాలు పోస్టు చేసిన వ్యక్తిని ఉత్తరప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. యూపీలోని బరేలీలో ఉన్న నవాబ్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఇమ్రాన్ అనే వ్యక్తి తన సోషల్ మీడియా అకౌంట్‌లో పాకిస్థాన్ జిందాబాద్ అని రాసి పోస్టు చేశాడు. అదికాస్తా వివాదానికి దారితీసింది. తమ మనోభావాలు దెబ్బతీసేలా పోస్టు చేశాడంతూ వినియోగదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆధారాలను సేకరించిన తర్వాత ఇమ్రాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రజల మనోభావాలను కించపరిచేలా తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పాకిస్థాన్ జిదాబాద్ అంటూ స్లోగన్‌ను పోస్టు చేసినందుకు అతడిని అరెస్టు చేశామని బరేలీ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్ శర్మ తెలిపారు. ఈ ఘటనలో దర్యాప్తు కొనసాగతున్నదని వెల్లడించారు.

వేగుచుక్క

# అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందాలి.

- ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశంలో ఇంచార్జ్ మంత్రి జూపల్లి.
- పాత పథకాలను యధాతథంగా కొనసాగిస్తామని స్పష్టీకరణ.
- పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు.
- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని వెల్లడి.







**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జనవరి 19 :**

పేద, బడుగు, బలహీనవర్గాలకు బాసటగా నిలువాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా అంకిత భావంతో కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి ఆదివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉమ్మడి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కవిత, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, నగర మేయర్ దండు నీతూ కిరణ్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ తదితులు పాల్గొన్నారు.

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో పై నాలుగు పథకాలను అమలు చేయడానికి జిల్లా యంత్రాంగాల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిష్ సంగ్వాన్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ లక్ష్యాలు, ప్రాధామ్యాలను ఇంచార్జ్ మంత్రి జూపల్లి ప్రస్తావిస్తూ, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా మేలు చేకూరేలా చూడాలని అధికారులకు హితవు పలికారు. అర్హత కలిగిన ఏ ఒక్కరు కూడా మినహాయించబడకూడదని, అదే సమయంలో అనర్హులకు లబ్ధిదారుల జాబితాలో చోటు దక్కకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. ఎక్కడైనా చిన్నచిన్న లోపాలు, సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే వాటిని సవరించుకోవాలని సూచించారు. ఇప్పటికే అమలులో ఉన్న పాత సంక్షేమ పథకాలను యధాతథంగా కొనసాగిస్తామని, ఏ ఒక్క పథకాన్ని కూడా ప్రభుత్వం ఎత్తివేయబోదని మంత్రి స్పష్టం చేశారు. పాత పథకాలకు అదనంగా మరో నాలుగు కొత్త పథకాలను ఈ నెల 26 నుండి అమలు చేయనుందని వెల్లడించారు. తమకు సంక్షేమ పథకాలు రాలేదని ఏ ఒక్కరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి, ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా ప్రయోజనం చేకూరేలా చూస్తామని, ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని భరోసా కల్పించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలు నిరంతర ప్రక్రియగా అమలు చేస్తామని అన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హులైన వారు ఆయా పథకాల కోసం దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అవసరమైతే ఆయా పథకాల నిబంధనలు సడలించాలని ఎమ్మెల్సీ కవితతో పాటు ఎమ్మెల్యేలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ సమన్వయ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తో పాటు ఉమ్మడి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎంపీ అర్వింద్ గాలి మాటలు మానుకో..

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 19:**



- మేము పసుపు బోర్డు డిమాండ్ చేసినప్పుడు అర్వింద్ రాజకీయాల్లోనే లేరు.
- బోర్డు సాధనకు ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రంపై ఒత్తడి చేశాను.
- పసుపుకు రూ 15 వేల కనీస మద్ధతు ధర ప్రకటించాలి.
- నిజామాబాద్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

ఎంపీ అర్వింద్ గాలి మాటలు మానుకో, మేము పసుపు బోర్డు డిమాండ్ చేసినప్పుడు అర్వింద్ రాజకీయాల్లోనే లేరని,
బోర్డు సాధనకు ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రంపై ఒత్తడి చేశానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. క్వింటాలు పసుపుకు రూ. 15 వేల కనీస మద్ధతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు దిగుమతులపై నియంత్రణ విధించాలని సూచించారు. ఈ రెండు చేసినప్పుడే పసుపు బోర్డుకు సార్థకత ఏర్పాడుతుందని, అప్పుడే పసుపు రైతులకు సంపూర్ణ న్యాయం లభిస్తుందని స్పష్టం చేశారు. తూతూమంత్రంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం కాదని, అందుకు తగిన సౌకర్యాలు, పరిశోధన సమర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలని సూచించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యం తరాలున్నాయని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని, ప్రొటోకాల్ ను పాటించలేదని, ఇది ప్రభుత్వ నియమని బంధనలను విరుద్ధమని స్పష్టం చేశారు. కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. పసుపు బోర్డును ఏర్పాటు చేయాలంటూ 2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశానని గుర్తు చేశారు. "పలువురు ముఖ్యమంత్రులను కలిసి పసుపు బోర్డు ఏర్పాటుకు మద్ధతుగా లేఖలు సేకరించాను. ప్రధాన మంత్రిని నరేంద్ర మోదీని రెండు సార్లు కలిసి బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. పార్లమెంటును అనేక సార్లు మాట్లాడడమే కాకుండా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటూ ప్రైవేటు మెంబర్ బిల్లును కూడా ప్రవేశపెట్టాను." అని వివరించారు. బోర్డు ఏర్పాటు మాత్రమే కాకుండా కనీస మద్ధతు ధరను ప్రకటించాలని, దిగుమతులపై నియంత్రణ విధించాలని కూడా కేంద్రానికి అనేక సార్లు వినతులు అందించానని అన్నారు. ఇలా తాను గతంలో త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని స్పష్టం చేశారు. రకరకాల మాటలతో రైతులను, ప్రజలను మభ్యపెట్టిన బీజేపీ ఎంపీ అర్వింద్ పై విరుచుకుపడ్డారు. గాలి మాటలు మాట్లాడడం మానేసి పసుపుకు మద్ధతు ధర సాధించాలని ఎంపీ అర్వింద్ కు సూచించారు. స్పైసెస్ బోర్డును బెంజ్ కారులాంటిదని, పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని గతంలో అర్వింద్ అన్నారని, పసుపును అవహేళన చేసిన అర్వింద్ కు ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఎంపీ అర్వింద్ కు వెకిలి మాటలు మాట్లాడడం అలవాటని అన్నారు. తాము పసుపు బోర్డు డిమాండ్ చేసే నాటికి అర్వింద్ అసలు రాజకీయాల్లో లేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన తండ్రిచాటు బిడ్డగా ఉన్నారని విమర్శించారు. "ఎంపీగా గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని అర్వింద్ బాండ్ పేపర్ పై రాసిచ్చారు. ఎంపీగా గెలిచిన తర్వాత పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డే బాగుటుందని అర్వింద్ అన్నారు. స్పైసెస్ బోర్డు బెంజ్ కారులాంటిది... పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని అర్వింద్ అన్నారు. ఒకవేళ బెంజ్ కారు ఉంటే... అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు ? ఎందుకు ఇంత వైరాధ్యంతో రకరకాల మాటలు చెబుతున్నారు ? ఎంపీ అర్వింద్ గాలి మాటలు మాట్లాడడం మానేయాలి." అని మండిపడ్డారు.

కాగా, స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద గతంలో కేసీఆర్ 42 ఎకరాలు కేటాయించారని, ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. జాక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించిందని, అక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేశారు. ఈ పత్రిక సమావేశంలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బాజిరెడ్డి జగన్ , నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్, మాజీ చైర్మన్ అలీమ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం.







- మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.
- నగరంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జనవరి 19**

: నిజామాబాద్ నగరంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా సుమారు 400 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని రాష్ట్ర ఎక్సయిజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ వెల్లడించారు. నగరంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర డీజీపీ జితేందర్, కలెక్టర్ రాజీవ్ గాంధీతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. బాలికలు, మహిళలకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ కేంద్రం గురించి విరివిగా ప్రచారం నిర్వహిస్తూ, మెరుగైన సేవలు అందించాలని, బాధితులకు అండగా నిలుస్తూ వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని హితవు పలికారు. అనంతరం నిజామాబాద్ నగరంలో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ. 380 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులకు, వరద జలాలు నిలువకుండా చేపడుతున్న స్టామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. గోల్ హనుమాన్ వద్ద నిర్మించిన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, జోన్ ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ, నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ కేశ వేణు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి పాల్గొన్నారు.

# మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులై ఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి, స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ – సహకరిస్తుంది. అర్హురాలైన ప్రతి మహిళలకూ సభ్యత్వం కల్పించి పథక ప్రయోజనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చుతారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది.

# పారిశ్రామికం వెలవెల!

రాష్ట్రంలో కొద్దిరోజులుగా నెలకొన్ని ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు వైఖరితో పారిశ్రామికరంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్కచూపులు చూసే పరిస్థితి నెలకొన్నది.

రాష్ట్రంలో కొద్దిరోజులుగా నెలకొన్ని ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు వైఖరితో పారిశ్రామికరంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్కచూపులు చూసే పరిస్థితి నెలకొన్నది. ఓ వైపు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఏపీలో భారీగా పారిశ్రామికవాడల అభివృద్ధి జరుగుతుండగా, మరోవైపు హైడ్రా వంటి కొత్తకొత్త వ్యవస్థలతో ప్రభుత్వమే ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేయడంతో రాష్ట్ర భవిష్యత్తుపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు రావాలంటే ముఖ్యంగా ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకం ఏర్పడాలి. ఆ తరువాత శాంతిభద్రతలు అదుపులో ఉండడం, సహృద్భావ వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలు ప్రభావితం చేస్తాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక పరిస్థితులన్నీ తలకిందులయ్యాయి.

పదేళ్లపాటు సజావుగా సాగిన పారిశ్రామిక రంగంలో ఓ విధమైన స్తబ్ధత నెలకొన్నది. ప్రభుత్వంలోని ప్రముఖుల ప్రతీకార రాజకీయాలకు పాల్పడటంతో అశాంతి నెలకొన్నది. విపక్ష నేతలే లక్ష్యంగా రోజుకో అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి



విచారణలు, దర్యాప్తులు చేపట్టడంతో అలజడి వాతావరణం ఏర్పడింది. దీనికితోడు అక్రమ నిర్మాణాల పేరుతో చేపట్టిన కూల్చివేతల కార్యక్రమం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. పేదల గుడిసెలతోపాటు భారీ భవంతులను కూడా నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంతో కొత్తగా ఇళు ,, ప్లాట్లు కొనుగోలు చేసేవారు వెనక్కితగ్గుతుండగా, అన్నీ సవ్యంగా ఉన్న ఇళ్లకు సంబంధించిన యజమానులు కూడా భయాందోళనలకు గురవుతున్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాలకు ఎంతో ప్రధానమైన సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. అప్పటి ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై ప్రముఖ కంపెనీ కేన్స్ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక అది గుజరాత్‌కు మకాం మార్చడం గమనార్హం. ముఖ్యంగా గుజరాత్‌లో ఇప్పటికే పలు సెమీకండక్టర్ల కంపెనీలు కొలువుదీరి అక్కడి ఎకోసిస్టం అభివృద్ధి కావడం, మన రాష్ట్రంలో ప్రభుత్వ విధానాలు పరిశ్రమకు అనుకూలంగా లేకపోవడంతో సెమీకండక్టర్ కంపెనీలు గుజరాత్‌కు క్యూ కడుతున్నాయి.

ఎగరేసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్

ఇదిలావుంటే, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కావడంతో అభివృద్ధి వేగం పెరిగింది. ఇటీవల పరిశ్రమల శాఖ అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో 100 పారిశ్రామికవాడల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఒక్కో ఇండస్ట్రియల్ పార్క్ 100 ఎకరాలకు తగ్గకుండా ఉండాలని అధికారులకు స్పష్టంచేశారు. అంతేకాకుండా కొత్త ఓడరేవులు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలైన్ల అభివృద్ధి, ఇతర నగరాలతో రోడ్డు కనెక్టివిటీని పెంచేందుకు స్పష్టమైన కార్యప్రణాళికలు ప్రకటించారు. ముఖ్యంగా గతంలో ఏర్పాటుచేసిన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం 99 ఏళ్ల లీజుకు భూములను సరసమైన ధరలకు సమకూర్చడంతోపాటు అనేక విధాలుగా పన్నురాయితీలను ప్రకటించింది. దీంతో తెలంగాణకు వచ్చే పెట్టుబడులకు ఏపీకి తరలిపోతున్నాయి. ఏపీలో సుస్థిర ప్రభుత్వం, కేంద్రం సహకారం పుష్కలంగా ఉండటం, శాంతిభద్రతల సమస్య లేకపోవడంతో పెట్టుబడిదారులు అక్కడివైపు చూస్తున్నారని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం పెట్టుబడులకు అనుకూలంగా లేదని, కక్షపూరిత రాజకీయాలతో తమకు నష్టం జరుగుతున్నదని పెట్టుబడిదారులు భయపడుతున్నారని వారు పేర్కొంటున్నారు. గత సంవత్సరకాలంగా ప్రభుత్వం ఒప్పందాల పేరుతో హడావుడి చేస్తున్నప్పటికీ వచ్చిన కంపెనీ ఒక్కటీ లేదని, దీన్నిబట్టి రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకోవచ్చని వారు చెబుతున్నారు.

కక్షపూరిత చర్యల వల్ల రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పెట్టుబడి పెట్టేవారు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. మన పెట్టుబడి సురక్షితమేనా? ఇక్కడ పెట్టుబడి వల్ల మనకు లాభాలొస్తాయా? అనే విషయాలు వారు ఆలోచిస్తారు. కాబట్టి ప్రభుత్వాలు కక్ష రాజకీయాలు కాకుండా చట్టబద్ధమైన చర్యలు మాత్రమే చేపట్టాలి.

# ఏఐజీ హాస్పిటల్స్ 800 కోట్ల పెట్టుబడి



ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ ఏఐజీ హాస్పిటల్స్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. రూ.800 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ ఏఐజీ హాస్పిటల్స్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. రూ.800 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం ప్రొటాన్ బీమ్ థెరపీ సిస్టాన్ని కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఆంకాలజీ సెంటర్లలో ఇది మూడోది కావడం విశేషం. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇది తొలుతది. క్యాన్సర్ అడ్వాన్స్ థెరపీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏఐజీ..ఐబీఏ నుండి అధునాతన ప్రొటాన్ బీమ్ థెరపీలో క్యాన్సర్ చికిత్సను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఇందుకోసం బెల్జియం కేంద్రంగా కార్యకలాపాలు అందిస్తున్న ఐబీఏతో జట్టుకట్టింది. ప్రొటాన్ బీమ్ థెరపీ అనేది రేడియోషన్ థెరపీలో అత్యంత ఖచ్చితమైన సమాచారం ఇవ్వనున్నది. ఇది అసాధారణమైన ఖచ్చితత్వంతో కణితులను లక్ష్యంగా చేసుకొని వైద్య సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ కాంయపస్‌లోనే నెలకొల్పుతున్న ఈ సెంటర్ 300 పడకల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఆంకాలజీ సెంటర్ త్వరలో అందుబాటులోకి రాబోతున్నది. ఏఐజీ హాస్పిటల్స్‌లో మేము చేసే ప్రతి పనిలోనూ రోగులను కేంద్ర బిందువుగా ఉంచడమే మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శణం. ప్రొటాన్ బీమ్ థెరపీ సిస్టమ్, ఐబీఏతో వ్యూహాత్మక భాగస్వామ్యంతో అత్యాధునిక సంరక్షనను అందించే మా లక్ష్యంలో ఒక పరివర్తనాత్మక ముందడుగును సూచిస్తాయి. ఇందుకోసం గచ్చిబౌలీ క్యాంపస్‌లో క్యాన్సర్ రోగులకోసం ప్రత్యేకంగా 300 పడకలతో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నాం.

# డీ-మార్ట్ లాభం 723 కోట్లు



త్రైమాసికానికిగాను సంస్థ రూ.723. 54 కోట్ల కన్సాలి డేటెడ్ నికర లాభాన్ని గడిం చింది. డీ-మార్ట్ లాభం 723 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 11: డీ-మార్ట్ పేరుతో రిటైల్ అవుట్ లెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.723.54 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.690.41 కోట్ల కంటే ఇది 4.8 శాతం అధికమని పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 17.68 శాతం ఎగబాకి రూ.15,972.55 కోట్లకు చేరుకున్నది. 2023–24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.13,572.47 కోట్లుగా ఉన్నది. నిర్వహణ ఖర్చులు 18.52 శాతం ఎగబాకి రూ.15,001.64 కోట్లకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ నెవెల్లీ నోరోన్హా మాట్లాడుతూ..పలు ఎఫ్ఎంసీజీ విభాగ ఉత్పత్తులను తగ్గించడం. మెట్రో నగరాల్లో స్టోర్లు అధికమవడం వల్లనే ఆర్థిక ఫలితాలపై ప్రభావం చూపుతున్నదన్నారు. గత త్రైమాసికంలో ఆన్‌లైన్‌లో ఆర్డర్లు 21 శాతం చొప్పున పెరిగాయని తెలిపింది.

డీ-మార్ట్ పేరుతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో

# దూసుకుపోతున్న ఎల్‌ఐసీ

ప్రభుత్వరంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) దూసుకుపోతున్నది. ప్రైవేట్ బీమా సంస్థల నుంచి పోటీ తీవ్రతరమైనప్పటికీ అధిక వృద్ధిని సాధిస్తున్నది.

ప్రభుత్వరంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) దూసుకుపోతున్నది. ప్రైవేట్ బీమా సంస్థల నుంచి పోటీ తీవ్రతరమైనప్పటికీ అధిక వృద్ధిని సాధిస్తున్నది. 2024 సంవత్సరంలో నూతన బిజినెస్ ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 14.64 శాతం వృద్ధిని సాధించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ విషయాన్ని వెల్లడించింది. బీమా రంగ ఇండస్ట్రీ 14.41 శాతం వృద్ధిని సాధించగా, ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు 14.55 శాతం వృద్ధి కనబరిచాయి. గడిచిన 12 నెలల్లో ఎల్ఐసీ రూ.2,33, 073.36 కోట్ల ప్రీమియం వసూళ్లు జరపగా, క్రితం ఏడాదిలో రూ.2,03,303 కోట్లుగా ఉన్నాయి. మొత్తంమీద లైఫ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ రూ.4,02,773.18 కోట్ల మేర ప్రీమియం కలెక్షన్లు జరిపాయి. దీంట్లో ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు రూ.1,69,699.83 కోట్ల మేర ప్రీమియం వసూళ్లు చేశాయి. 2023లో వసూలు చేసిన రూ.1,48,323.21 కోట్లతో పోలిస్తే 14.41 శాతం అధికమని పేర్కొంది. దీంట్లో ఇండివిజ్యూవల్ ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 4.92 శాతం వృద్ధిని సాధించింది. రూ.58, 486.69 కోట్ల నుంచి రూ.61,365.75 కోట్లకు పెరిగాయి. గడిచిన




సంవత్సరంలో ఎల్ఐసీ 1.96 కోట్ల పాలసీలు, స్కీంలను జారీ చేసింది. అంతక్రితం ఏడాది విక్రయించిన 2.01 కోట్ల పాలసీలతో పోలిస్తే 2.72 శాతం తగ్గాయి.


# భారత్‌లో చొరబాటుకు బంగ్లా స్మగ్లర్ల యత్నం

బెంగాల్‌లోని మాల్దా జిల్లా సరిహద్దులో బంగ్లాదేశ్ చొరబాటుదారులను, స్మగ్లర్లను భారత సైనికులు మన భూ భాగంలోకి రాకుండా అడ్డుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత నవాడ ఔట్‌పోస్ట్ సమీపంలో చొరబాటుకు యత్నిస్తున్న సాయుధులైన 20 మంది కదలికలను బీఎస్ఎఫ్ జవాన్లు గుర్తించారు. బెంగాల్‌లోని మాల్దా జిల్లా సరిహద్దులో బంగ్లాదేశ్ చొరబాటుదారులను, స్మగ్లర్లను భారత సైనికులు మన భూ భాగంలోకి రాకుండా అడ్డుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత నవాడ ఔట్‌పోస్ట్ సమీపంలో చొరబాటుకు యత్నిస్తున్న సాయుధులైన 20 మంది కదలికలను బీఎస్ఎఫ్ జవాన్లు గుర్తించారు.



కొందరు అప్పటికే కంచెను దాటుకుని భారత భూభాగంలోకి వచ్చినట్టు గమనించారు. సైనికుల కళ్లు గప్పేందుకు చొరబాటుదారులు ఎక్కువ కాంతి గల ఫ్లాష్‌లైట్‌ను ఉపయోగించారు. చొరబాటుదారులను చెదరగొట్టేందుకు సైనికులు గాల్లోకి రెండు రౌండ్ల కాల్పులు జరిపారు.

# హిందువులపై దాడులు రాజకీయపరమైనవే!




నిరుడు తమ దేశంలో హిందూ, బౌద్ధ, క్రైస్తవ మైనారిటీలపై జరిగిన దాడులు చాలావరకు రాజకీయ పరమైనవేనని బంగ్లాదేశ్ ప్రభుత్వం శనివారం ప్రకటించింది. కొన్ని మాత్రం మత పరమైనవని అంగీకరించింది. ఈ దాడులపై నమోదైన కేసుల్లో 35 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. నిరుడు తమ దేశంలో హిందూ, బౌద్ధ, క్రైస్తవ మైనారిటీలపై జరిగిన దాడులు చాలావరకు రాజకీయ పరమైనవేనని బంగ్లాదేశ్ ప్రభుత్వం శనివారం ప్రకటించింది. కొన్ని మాత్రం మత పరమైనవని అంగీకరించింది. ఈ దాడులపై నమోదైన కేసుల్లో 35 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. తమపై గత ఏడాదిలో 2,010 మతపరమైన దాడులు జరిగాయని బంగ్లాదేశ్‌లోని హిందూ, బుద్ధిస్ట్, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ ఇటీవల ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదుల కోసం పోలీసులు వాట్సాప్ నంబరును అందుబాటులోకి తెచ్చారని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం తెలిపింది.

# ఈ ఏడాది భారత ఆర్థిక స్థితి కొద్దిగా బలహీనం

ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక పరిస్థితి నిలకడగా పెరగనున్నప్పటికీ భారతదేశ ఆర్థిక స్థితి మాత్రం స్వల్పంగా బలహీనపడే అవకాశం ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా అభిప్రాయపడ్డారు. ప్రధానంగా అమెరికా వాణిజ్య విధానం ఆధారంగా ప్రపంచంలో ఈ ఏడాది అనిశ్చితి ఏర్పడే అవకాశం చాలా ఉన్నట్టు ఆమె చెప్పారు. ప్రపంచ ఎకానమీ నిలకడగా పెరుగుదల ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అంచనా ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక పరిస్థితి నిలకడగా పెరగనున్నప్పుటకీ భారతదేశ ఆర్థిక స్థితి మాత్రం స్వల్పంగా బలహీనపడే అవకాశం ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా అభిప్రాయపడ్డారు. ప్రధానంగా అమెరికా వాణిజ్య విధానం ఆధారంగా ప్రపంచంలో ఈ ఏడాది అనిశ్చితి ఏర్పడే అవకాశం చాలా ఉన్నట్టు ఆమె చెప్పారు. శుక్రవారం జరిగిన వార్షిక మీడియా రౌండ్ టేబుల్ సమావేశంలో నిలకడగా ఉండవచ్చని,మార్పులు ఉండే అవకాశం ఉందని తెలిపారు. 2025లో భారతదేశ ఆర్థిక పరిస్థితి కొద్దిగా బలహీనంగా ఉండే అవకాశం ఉందని ఆమె అంచనా వేశారు. అయితే దీనిపై ఆమె వివరణ ఇవ్వలేదు. గతంలో తాము ఊహించినదాని కన్నా అమెరికా మెరుగ్గా ఉందని, యూరోపియన్ యూనియన్ స్తంభించి పోయిందని, భారత్ కొద్దిగా బలహీనంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు.

# పాక్‌తో స్నేహాన్ని బలపరుచుకుంటున్న బంగ్లా..

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా.. ఆ దేశం వీడి భారత దేశంలో తలదాచుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆమెను అప్పగించాలంటూ బంగ్లా సర్కారు భారత్‌ను కోరుతుండగా.. ఇండియా స్పందించట్లేదు. ఈక్రమంలనే బంగ్లాదేశ్.. భారత దేశ శత్రు దేశమైన పాకిస్థాన్‌తో తన స్నేహాన్ని బలపరుచుకుంటుంది. తాజాగా పాకిస్థానీలకు వీసా ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నట్లు ప్రకటించి అందరికీ షాకిచ్చింది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఒకప్పుడు పాకిస్థాన్ చెర నుంచి విడిపోవడానికి యుద్ధమే చేసిన బంగ్లాదేశ్.. ఇప్పుడు అదే పాకిస్థాన్ స్నేహం కోసం ఉవ్విళ్లూరుతోంది. హసీనా ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత తాత్కాలికంగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ యూనస్.. భారత వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ఇరు దేశాల సంబంధాలను తీవ్రంగా దెబ్బ తీస్తున్నారు. మరోవైపు పాకిస్థాన్ అనుకూలంగా చర్యలు తీసుకుంటున్నారు. పాకిస్థాన్ దోస్తీ కోసం ఎంత చేయాలో, ఏమేం చేయాలో అంతా చేస్తున్నారు.

తాజాగా ఆ దేశంతో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు వీసా ప్రక్రియను యూనస్ సర్కారు మరింత సులభతరం చేశారు. పాకిస్థాన్ రాయబారులు, ఉన్నతాధికారులకు వీసాలు జారీ చేసే



సమయంలో ఢాకా నుంచి ప్రత్యేక క్లియరెన్స్ అవసరం ఉండేది. ఇప్పుడు ఆ క్లియరెన్స్‌లు ఏవీ అవసరం లేకుండా నేరుగా వీసాలు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నట్లు పాకిస్థాన్‌లోని బంగ్లాదేశ్ హైకమిషనర్ ఇక్బాల్ హుస్సేన్.. లాహోర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వ్యాపార వర్గాలకు వెల్లడించారు.

పాకిస్థాన్‌తో సత్సంబంధాల కోసం యూనస్ సర్కారు చర్యలు తీసుకుంటున్నట్లు ఇక్బాల్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని, పెట్టుబడులను మరింతగా పెంచేందుకు ఈ తరహా నిర్ణయాలు తీసుకొంటున్నారని చెప్పుకొచ్చారు.

180 మిలియన్ల జనాభా ఉన్న బంగ్లాదేశ్.. పాకిస్థాన్‌కు ముఖ్యమైన వాణిజ్య మార్కెట్‌గా మారుతుందని ఇక్బాల్ అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఇరు దేశాలు లబ్ధి పొందవచ్చని సూచించారు.

దక్షిణాసియాలో ప్రాంతీయ సహకారం పెంపొందించేందుకు ఈ తరహా చర్యలు అవసరమని చెప్పారు. ప్రాంతీయ వాణిజ్యం, సహకారాన్ని పెంపొందించడానికి దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం-సార్క్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత బంగ్లాదేశ్ ప్రాధాన్యతలు మారిపోయాయి. విదేశాంగ విధానంలో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంతకాలం భారత్‌తో స్నేహపూర్వక వైఖరితో ఉండే బంగ్లాదేశ్, ఇప్పుడు శత్రువుగా భావిస్తూ పాకిస్థాన్ పంచన చేరుతోంది. ఈ క్రమంలోనే ఇరుదేశాలల మధ్య వాణిజ్య సంబంధాలను క్రమంగా పెంచుకుంటున్నాయి. దానిలో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి గత నెల పాక్ నుంచి నేరుగా బంగ్లాకు కార్గో షిప్, సరకు రవాణా నౌకలు చేరుకున్నాయి. షేక్ హసీనా సర్కారు ఉన్న సమయంలో పాక్ నుంచి వచ్చే కార్గో షిప్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్న నిబంధన ఉండేది. కానీ ఇప్పుడు ఆ నిబంధనను తొలగించింది యూనస్ సర్కారు. దీని వల్ల కార్గో తరలింపు సులభమైంది. అయితే సరకు రవాణా ముసుగులో ఈశాన్య రాష్ట్రాల్లోని వేర్పాటు గ్రూపులకు ఆయుధాలు అందొచ్చని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# హిందువులపై దాడులు రాజకీయపరమైనవే..

బంగ్లాదేశ్‌లో చాలా కాలంగా మైనార్టీలు, హిందువులు, బౌద్ధులు, క్రైస్తవులపై పెద్ద ఎత్తున దాడులు చేస్తోంది. అయితే ఈ దాడులన్నీ మతపరమైన దాడులు కావని రాజకీయ పరమైనవే అని.. తాజాగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో కొన్ని కేసులు మాత్రమే మతపరవమైనవి అని అంగీకరించింది. 2024 నుంచి ఇప్పటి వరకు బంగ్లాదేశ్‌లో ఎన్ని కేసులు నమోదు అయ్యాయో కూడా వెల్లడించింది. అలాగే అందులో ఎన్ని మతపరమైన కేసులు ఉన్నాయి, మరెన్ని రాజకీయ పరమైన కేసులు ఉన్నాయో కూడా స్పష్టం చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్ల కారణంగా.. 2024 ఆగస్టు నెలలో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి పారిపోయారు. ముఖ్యంగా 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికి భారత దేశానికి వలస వచ్చారు. ప్రస్తుతం ఆమె ఇక్కడే ఆశ్రయం పొందుతుండగా.. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్.. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధి, నేతగా ప్రస్తుతం అధికారాలు చేపట్టారు. ఇక అప్పటి నుంచి బంగ్లాదేశ్‌లో మైనార్టీలు, హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయి. మైనార్టీ వర్గాలపై ముఖ్యంగా హిందువు లపై జరుగుతున్న ఈ దాడులు మతపరమైనవి కావని.. ఇందులో ఎక్కువ కేసులు రాజకీయ పరమైనవేనని తాజాగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబర్ 11వ తేదీ అంటే శనివారం రోజు విడుదల చేసిన ఈ ప్రకటనలో.. బంగ్లాదేశ్‌లో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, అందులో ఎన్ని మతపం మైన, రాజకీయపరమైన కేసులు ఉన్నాయో కూడా స్పష్టం చేసింది. ముఖ్యంగా 2024 ఆగస్టు నెలల నుంచి మొత్తం 115 కేసులు నమోదు కాగా.. 100 మందిని అరెస్ట్ చేసినట్లు బంగ్లా సర్కారు వెల్లడించింది.ముస్లిం ఆధిపత్య దేశంలో... హిందూ, బుద్ధ, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్‌పై మొత్తం 1769 మతపరమైన దాడులు జరిగినట్లు వివరించింది. ఇందులో దాడులు, విధ్వంసం, దోపిడీ కేసులు ఉన్నాయని స్పష్టం చేసింది. వీటన్నిటిపై పోలీసులు కేసులు నమోదు చేయగా.. 1234 కేసులు రాజకీయ పరమైనవి అని తెలిపారు.

# బద్ధలైన మరో అగ్నిపర్వతం

ఇండోనేషియాలో మరో అగ్నిపర్వతం బద్ధలైం ది. శనివారం మధ్యాహ్నం తూర్పు ఇండోనేషియాలో మౌంట్ ఇబూ అగ్నిపర్వతం బద్ధలు కావడంతో సెగలు కక్కుతూ లావా విరజిమ్మింది. ఈ లావాతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఇండోనేషియా లో మరో అగ్నిపర్వతం బద్ధలైంది. శనివారం మధ్యాహ్నం తూర్పు ఇండోనేషియాలో మౌంట్ ఇబూ అగ్నిపర్వతం బద్ధలు కావడంతో సెగలు కక్కుతూ లావా విరజిమ్మింది. ఈ లావాతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఈ పొగలు అగ్నిపర్వతం పరిసరాల్లో చుట్టూ నాలుగు కిలోమీటర్ల పరిధిలో వ్యాపించాయి. ఉత్తర మలూకూ ప్రావిన్స్‌లోని హల్మెహరా ఐలాండ్‌లో ఈ అగ్నిపర్వతం ఉన్నది. అగ్నిపర్వతం బద్ధలైన ప్రదేశం నుంచి దాదాపు 2 కిలోమీటర్ల వరకు ఈ లావా విస్తరించిందని అధికారులు తెలిపారు. అగ్నిపర్వతంపై కింద ఎర్రటి లావా, ఆపైన నల్లటి దట్టమైన పొగలు వ్యాపించి ఉన్నాయని పేర్కొన్నారు. ఇండోనేషియా లో మరో అగ్నిపర్వతం బద్ధలైంది. శనివారం మధ్యాహ్నం తూర్పు ఇండోనేషియాలో మౌంట్ ఇబూ అగ్నిపర్వతం బద్ధలు కావడంతో అగ్నిపర్వతానికి 5.5 కిలోమీటర్ల కంటే లోపల ఉన్న నివాసితులు, పర్యాటకులు ఆ ప్రదేశాలను ఖాళీ చేసి వెళ్లిపోవాలని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. అగ్నిపర్వతం నుంచి వెల్లడైన బూడిద వర్షంలా కిందకు వచ్చే ప్రమాదం ఉందని, కాబట్టి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ముకానికి మాస్క్, కళ్లకు అద్దాలు ధరించాలని అధికారులు సూచించారు. మౌంట్ ఇబూ ఇండోనేషియాలో అత్యంత యాక్టివ్ అగ్నిపర్వతాల్లో ఒకటని చెప్పారు. గత ఏడాది ఆ అగ్నిపర్వతం ఏకంగా 2 వేల సార్లు బద్ధలైందని అన్నారు. 2022 లెక్కల ప్రకారం హల్మెహరా దీవిలో 7 లక్షల మంది ఉంటున్నారని తెలిపారు.